గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 29-11-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-11-29 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-11-30 | 2022-12-01 | 2022-12-02 | 2022-12-03 | 2022-12-04 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 2.0 | 4.0 | 8.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 29.8 | 29.7 | 29.6 | 29.4 | 29.3 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 20.8 | 20.6 | 20.5 | 20.4 | 20.1 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 90 | 91 | 93 | 89 | 88 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 74 | 73 | 71 | 72 | 72 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6.0 | 6.0 | 6.0 | 8.0 | 10.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 70 | 70 | 70 | 70 | 70 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 2 | 3 | 5 | 6 | 7 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 29-30 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 20-21 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

విత్తుటకు తేమ తగినంత వున్న చోట్ల ఆరుతడి క్రింద వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, మొక్కజొన్న, వంటి పంటలను విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వరి నారు మడులలో కాండం తొలుచు పురుగు మరియు ఉల్లి కోడు ఆశించే అవకాశం వుంది. నివారణగా కార్బోఫ్యురాన్ 3 జి గుళికలు సెంటు నారు మడికి 160 గ్రా. చొ.న వెదజల్లుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • నవంబరు రెండవ పక్షంలో వేరుశనగ విత్తే రైతులు సరైన రకాలను ఎంపిక చేసుకొని, విత్తుకొనే ముందుగా విత్తన శుద్ధి కొరకు ఒక కిలో విత్తనానికి ఇమిడాక్లోప్రిడ్ 2.0 మీ.లీ. మరియు మాంకోజెబ్ 3.0 గ్రా. (లేదా) 1 గ్రా. టెబ్యుకొనొజోల్ మందును పట్టించి విత్తుకోవాలి. • విత్తుట చేపట్టే ముందు సరైన రకాలైన విశిష్ట, ధరణి, నారాయణి, కె-6, కె-9, కదిరి అనంత (70-75 కి./ఎ, విత్తు దూరము: 25.5 x 10); కదిరి అమరావతి, ధీరజ్, ప్రగతి, నిత్య హరిత, కదిరి హరితాంధ్ర (80-85 కి./ఎ, విత్తు దూరము: 22.5 x 10), కె-7, కె-8 బోల్డ్ (85-90 కి./ఎ, విత్తు దూరము: 30 x 10). • పొలం చుట్టూ 4-6 సాళ్ళ జొన్న / మొక్క జొన్న పంటలను విధిగా విత్తుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం నారుమడులు పోసుకుంటున్న రైతులు ఎన్.ఎల్.ఆర్-3354, ఎన్.ఎల్.ఆర్-4001, 40054, బి.పీ.టి-5204, ఎన్.డి.ఎల్.ఆర్-7, ఎన్.ఎల్.ఆర్-34449, ఎమ్.టి.యు-1010 వంటి రకాలను ఎన్నుకొని ఎకరాకు 25-30 కేజీల విత్తనం చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. • వరి నారు మడులలో కాండం తొలుచు పురుగు మరియు ఉల్లి కోడు ఆశించే అవకాశం వుంది. నివారణగా కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు సెంటు నారు మడికి 160 గ్రా. చొ.న వెదజల్లుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కంది మరియు ఇతర అపరాలలో మొగ్గ దశ మొదలయ్యే అవకాశం ఉన్నందున మారుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు మరియు ఇతర కాయ తొలుచు పురుగులు ఆశించకుండా గ్రుడ్డు దశలోనే వేప నూనె 5 మి.లీ. + 1 గ్రా. సబ్బు పొడి (లేక) 5 శాతం వేప గింజల కషాయం (5% NSKE) (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| పశుగ్రాసం జొన్న | గడ్డి జొన్న విత్తుకొనేందుకు నవంబర్ మాసము అనువైన సమయం. సరైన రకాలను ఎన్నుకొని ఎకరాకు 5-6 కిలోల విత్తనం చొ.న వరుసకు వరుసకు మధ్య 30 సెం.మీ. మరియు మొక్కల మధ్య 10 సెం.మీ. ఉండేలా విత్తుకోవాలి. |

**ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:**

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |